AP 4PG 22 01 2025 wednesday qxp_Layout 1 21-01-2025 10:01 PM Page 1




అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 22- 01 - 2025

# రైతు సమస్యలపై తీసిన లఘు చిత్రాలకు అవార్డుల ప్రదానం

ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని అనంతపురం ఫిల్మ్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు రషీద్ భాష ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా లఘు చిత్రాల పండుగ పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (నాగమల్లి ఓబులేసు జై కిసాన్ ఫౌండేషన్) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా లఘు చిత్రాల ఉత్సవం ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సమస్యల మీద పరిష్కార మార్గాలను చూపుతూ తీసిన లఘు చిత్రాలకు గాను నాగమల్లి ఓబులేసు గారి చేతుల మీదుగా ఫిబ్రవరి 2 ద తేదీన జరుగు అవార్డు కార్యక్రమం లో అందజేయనున్నట్లు తెలిపారు. 7వ అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ లో అందులో భాగంగా జనవరి 27 నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరిగే అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక కళాకారులు, లఘుచిత్రాల డైరెక్టర్లు, కొరియోగ్రాఫర్లు, వారి యొక్క టాలెంట్ను నిరూపించుకొనేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జి ఎం ఎస్ గ్యాలరీ నిర్మాత %+వీ% సురేష్ 50 వేల రూపాయల బడ్జెట్ తో లఘు చిత్రం నిర్మించే




అవకాశం కల్పించునట్లు తెలిపారు. అలాగే మీరు నిర్మించిన లఘు చిత్రాలకు కాంపిటీషన్ ,నాన్ కాంపిటీషన్ బహుమతులు 18 రకాల కేటగిరిలలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇందుకు ఆసక్తి గలవారు వారి యొక్క లఘు చిత్రాలను వాట్సాప్ ద్వారా ఈనెల జనవరి 25వ తేదీ లోపల పంపగలరని నిర్వాహకులు తెలిపారు.మరిన్ని వివరాలకు అనంతపురం ఫిలిం సొసైటీ అధ్యక్షులు రషీద్ భాష వారిని సంప్రదించాలని కోరారు.

ఫోన్ నెంబర్ 9676350681, 7288022467

# పామిడి అభివృద్ధికి సహకరించండి : గుమ్మనూరు జయరాం.



పామిడి, జనవరి 21 (అనంత ప్రభ)

పామిడి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి నందు గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విలేకరుల ముఖా ముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పామిడి పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ సందర్భంగా కొంత మంది మీడియా మిత్రులు తనపై లేనిపోని వార్తలను ప్రచురిస్తున్నారని అక్కడ ఉండే వాస్తవాలను తెలుసుకొని పత్రికలలో ప్రచురించాలని ఈ సందర్భంగా మీడియా మిత్రులను గుమ్మనూరు జయరాం కోరారు. రోడ్డు విస్తరణ పనులలో కొద్ది వరకు ఆలస్యం జరగడం నిజమేనని కానీ ఎట్టి పరిస్థితులలో రోడ్డు విస్తరణ పనులను ఆపే ప్రసక్తే లేదని రోడ్డు విస్తరణ పనులకు ఎవరు అడ్డుపడినా కూడా కచ్చితంగా వారి తాటతీస్తానని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ప్రధానంగా ప్రజలకు మీడియా మిత్రులు వాస్తవాలను తెలియజేయాలని జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని మీకు చేతులు జోడించి నమస్కరిస్తున్నానని కేవలం వారి మాట వీరి మాట విని కాకుండా వాస్తవాలను ప్రచురించి ప్రజలకు నిజ నిజాలు ఏంటో తెలియజేయాలని మీరు నన్ను ఎదురుగా ఏ ప్రశ్న అడిగినా కూడా దానికి సమాధానం చెప్పడానికి సిద్ధం గా ఉన్నానని నేను ఏ కల్మషం లేని మనిషిని అని ఇలా గతంలో ఏ పాలకులు కూడా మీడియా సోదరులను ఎదురుగా కూర్చోబెట్టుకొని మీకు నచ్చిన ప్రశ్నలు అడగండి అని అడిగిన దాఖలాలు కూడా లేవని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు..

# సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశులు కన్నుమూత

ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం చిన్న హొతురు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వెంకటేశులు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశులు తన తండ్రి ఎల్లప్ప యొక్క ఆశయాలను పునికి పుచ్చుకొని సిపిఐ పార్టీలో పనిచేశారు. ఉరవకొండ నియోజకవర్గం లో పార్టీ అగ్ర నాయకులైన కోటిరెడ్డి, చాయాపురం రంగన్న, రాకెట్ల నారాయణ రెడ్డి, పెంచలపాడు తిప్పారెడ్డి, మరియు అదే గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులైన మహిపతి ఓబయ్య, హనుమప్ప, పెద్ద హనుమంతప్ప, కుమారప్ప తదితర నాయకుల యొక్క నాయకత్వంలో వెంకటేశులు పనిచేశారు. సీపీఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజానాట్యమండలి తదితర ప్రజాసంఘాలలో కూడా ఆయన పనిచేశారు.

వెంకటేశుల మృతి పార్టీకి తీరని లోటు

పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నో పోరాటాలను నిర్వహించిన కామ్రేడ్ వెంకటేశులు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ ఉరవకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎంబి చెన్నారాయుడు, గన్నేమల్లేసి, పురిడి తిప్పయ్య, నాగన్న పేర్కొన్నారు. చిన్న హొతురులో కామ్రేడ్ వెంకటేశులు భౌతిక గాయాన్ని నాయకులు సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.వెంకటేశులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఘనంగా అంకాలమ్మ కుంటమ్మా జాతర..





పామిడి, జనవరి 21 (అనంత ప్రభ)

పామిడి పట్టణమునందు వెలసినటువంటి అంకాలమ్మ, కుంటమ్మ జాతర సందర్భంగా మంగళవారం రోజున ఆరు పళ్ళ విభాగంలో దూలం పందాలను నిర్వహించడం జరిగింది. అందులో విజేతలైనటువంటి జతలు ఈ విధంగా ఉన్నాయి, అదేవిధంగా బుధవారం రోజున కేటగిరి విభాగంలో దూలం పందాలను నిర్వహించడం జరుగుతుంది. ఆరు పళ్ళ విభాగంలో మొదటి విజేత రామచంద్ర రెడ్డి రాయవరం నాగర్ కర్నూలు జిల్లా వారి ఎద్దులు 4464.08 అడుగులు, రెండవ విజేత లవణకుమార్ పందికొన్న మరియు శివ గోపి యాదవ్ కర్నూలు జిల్లా వారి ఎద్దులు 4139 అడుగులు, మూడో విజేత మహేశ్వరరెడ్డి జమ్మలమడుగు కడప జిల్లా వారి ఎద్దులు 4000 అడుగులు, నాలుగవ విజేత రమేష్ నాయుడు కలుగొట్ల మరియు మహిమున్న మల్లెల నంద్యాల జిల్లా వారి ఎద్దులు 3917 అడుగులు, ఐదవ విజేత శాపాద్ కడప మరియు సాత్విక్ రెడ్డి పొద్దుటూరు కడప జిల్లా వారి ఎద్దులు 3566 అడుగులు, ఆరవ విజేత సాయి వర్ధన్ మిడుతూరు నంద్యాల జిల్లా వారి ఎద్దులు 3500 అడుగుల దూరం దూలాన్ని లాగి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంగళవారం రోజున ఆరు పళ్ళ విభాగం పూర్తి కావడంతో, బుధవారం రోజున కేటగిరి విభాగంలో దూలం పందాలను నిర్వహిస్తామని, విజేతలుగా నిలిచినటువంటి వారికి బహుమతులను కూడా అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలపడం జరిగింది..

# హిందూపూర్ అభివృద్ధి పనుల్లో ఎమ్ ఎల్ ఏ బాలకృష్ణ

ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)

సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం నందమూరి బాలకృష్ణ 3 రోజులు పర్యటనలో భాగంగా మంగళవారం చిలమత్తూరు మండలం బ్రహ్మేశ్వరం పల్లి శుద్ధజల కేంద్రం ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం చిలమత్తూరు మండలంలోని రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేశారు , అనంతరం నేషనల్ హైవే నుంచి దిగువపల్లి తాండకి నూతనంగా వేస్తున్న రోడ్డుకు శంకుస్థాపన వంటి పలు అభివృద్ధి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో చిలమత్తూరు తెలుగుదేశం నాయకులతో కలిసి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# రాతిదూలం లాగుడు పోటీలకు రెండవ బహుమతి 15వేల రూ విరాళం అందజేసిన నాగులగుడ్డం వెంకటరమణ

శింగనమల, జనవరి 21 (అనంత ప్రభ)

పామిడి మండలం కొండూరు రోడ్డు అంకాల్లమ్మ కుంటేమ్మ దేవస్థానము నందు రాతి దూలం లాగు పోటీలకు రెండో బహుమతి 15వేల రూపాయలు విరాళాలు అందజేసిన వైసిపి నాయకులు నాగులగుడం దాసరి వెంకటరమణ

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అంకాలమ్మ కుంటెమ్మ జాతర సందర్భంగా రాతి దూలం లాగు పోటీలకు తన వంతు సహాయంగా 15000 రూపాయలు విరాళాలు అందజేస్తున్నామని తెలిపారు

అలానే అమ్మవారి దయతో ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు అలానే రాబోయే సంవత్సరం కూడా రెండవ బహుమతి గానీ మొదటి బహుమతి గానీ రాతి దూలం లాగుడు పోటీలకు విరాళాలు అందజేస్తామని అన్నారు రెండో బహుమతి గుడి కమిటీ నంబర్లు ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు రాతి దూలం లాగు పశు యాజమాన్యులు నాగులగుడ్డం వెంకట రమణ కు ఘనంగా సన్మానం చేశారు.



అలానే రెండవ బహుమతి అందజేసే అవకాశం ఇచ్చినందుకు గుడి పెద్దలకు గ్రామస్తులకు రాతి దూలం లాగు పశు యాజమాన్లకు ప్రజలకు వైసీపీ నాయకుడు నాగులగుడం వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

# దేవర కార్యక్రమంలో పాల్గొన్న జెసి, జయరాం.

పెద్దవడుగూరు, జనవరి 21 (అనంత ప్రభ)

తాడపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామంలో ఊరి దేవర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు, పామిడి ఇంచార్జ్, డేర్ అండ్ డాషింగ్ లీడర్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు జయరాం గారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి మరియు గుమ్మనూరు నారాయణ తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామంలో బంధుమిత్రుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్ద పెద్దమ్మతల్లి దేవర కార్యక్రమంలో తాడిపత్రి శాసన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి తో కలిసి పాల్గొని వారి అతిథ్యాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కోనాపురం గ్రామ పెద్దలు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కి డప్పులు వాయిద్యాలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



# కడదరకుంట లో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా ఘనంగా గ్రామ దేవర

కూడేరు, జనవరి 21 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కడదరకుంట గ్రామం నందు మంగళవారం రోజున గ్రామ దేవత పెద్దమ్మ దేవర రెండవ రోజును పురస్కరించుకుని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వైభవంగా గ్రామ దేవరను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుండారపు నాగేంద్రప్రసాద్ దంపతులు బొడ్రాయి, మరియు శ్రీ పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే స్థానికులు ఘనంగా ఊరి దేవరను ఎంతో ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. కడదరకుంట గ్రామమంత పురవీధులన్ని బంధు, మిత్రులతో, కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కూడేరు నుండి కడదరకుంట గ్రామమునకు నూతన నూతన తారు రోడ్డు, గ్రామంలో సిసి రోడ్లు వాటి పనులకు కోసం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయడం



చాలా అభినందనీయమని స్థానికులు మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ అరవకూరు బ్రహ్మయ్య, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ భర్త కొండపల్లి రాజశేఖర్, మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, చింతల నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## కట్టకిందపల్లి ఊరి దేవర కార్యక్రమంలో పాల్గొన్న చెన్నకేశవరెడ్డి..



పామిడి, జనవరి 21 (అనంత ప్రభ)
పామిడి మండలం కట్టాకిందపల్లి గ్రామం నందు శ్రీ పెద్దమ్మ తల్లి ఊరి దేవర కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. శ్రీ పెద్దమ్మ తల్లి ఊరు దేవర కార్యక్రమనికీ ఆ ఊరి వైయస్సార్సీపి నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు నైరుతి రెడ్డి మరియు గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి మండల వైఎస్సార్సీపీ నాయకులు శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకొని, వారు ఏర్పాటు చేసిన దేవర మరియు విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టాకిందపల్లి మరియు పామిడి పట్టణం, మండలం వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

## సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జనవరి 21 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం,నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలపై ముఖ్యంగా తాగునీటి, పారిశుద్ధ్యము, విద్యుత్ సమస్యల పై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అంతేగాక ప్రజలు సమస్యలపై ఇచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, జవాబుదారితనం వహించాలని తెలిపారు. ముఖ్యంగా ఇంటి స్థలం కలిగి అర్హులైన పేద వారందరికీ పక్కా మంజూరు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు.

## సచివాలయాల్లో అందుబాటులో ఆధార్ సేవలు - కులగణన డేటా ప్రదర్శించాలి

ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)
సచివాలయాల్లో కులగణన డాటా ను ప్రదర్శించాలంటూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో 1000 సచివాలయాల్లో అందుబాటులోకి ఆధార్ సేవలు తెచ్చారు.
గతంలో విధించిన గడువు జనవరి 20వ తేదీతో ముగియగా, తాజాగా దాన్ని 23వ తేదీ వరకు పొడిగించింది. అన్ని సచివాలయాల్లో కులగణన డేటా ప్రదర్శించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం పేర్కొంది. అలాగే 1000 సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా కిట్లు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

## అమెరికా అధ్యక్షుడి చేతిలో శక్తిమంతమైన ఆయుధం... ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అంటే ఏమిటి?




ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)
చట్టసభ ఆమోదం లేకుండా అధ్యక్షుడు జారీ చేసే లిఖితపూర్వక ఆదేశాలే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్
అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్
తొలి సారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 220 ఆర్డర్లు జారీ చేసిన డొనాల్డ్ ట్రంప్
అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ అనేక కీలక అంశాలకు సంబంధించి తక్షణమే నిర్ణయాలు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తొలిరోజే ఆయన దాదాపు వందకు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో అధ్యక్షుడి చేతిలో అత్యంత శక్తిమంతమైన సాధనంగా పేర్కొనే ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల ప్రాధాన్యం, వాటి అమలు గురించిన అంశాలను ఒకసారి చూద్దాం.
ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అంటే .. అమెరికా చట్టసభ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అధ్యక్షుడు జారీ చేసే లిఖితపూర్వక ఆదేశాలు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లకు కొన్ని పరిమితులు ఉంటాయి. ఈ ఆదేశాలకు చట్టబద్ధత ఉంటుంది. ఇందులో ప్రభుత్వ విధానాలకు సంబంధించి అధ్యక్షుడు తీసుకునే కీలక నిర్ణయాలు ఉంటాయి. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను తిరస్కరించేందుకు చట్టాన్ని తీసుకొచ్చే అవకాశం కాంగ్రెస్‌కు ఉన్నప్పటికీ.. దానిపై వీటో అధికారం మాత్రం అధ్యక్షుడికే ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ఆమోదించలేని అంశాలను తమ అజెండాలో అధ్యక్షుడు పెట్టుకుంటారు.
అమెరికా చరిత్రలో వేల కొద్దీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ అయ్యాయి. జార్జ్ వాషింగ్టన్ ఎనిమిది ఆర్డర్లపై సంతకాలు చేస్తే.. ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ అత్యధిక ఆర్డర్లపై సంతకాలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ తొలిసారి అధ్యక్ష బాధ్యతల్లో 220 ఆర్డర్లపై సంతకాలు చేయగా, జో బైడెన్ తన హయాంలో 160 ఆర్డర్లపై (డిసెంబర్ 20 నాటికి) సంతకాలు చేశారు. అయితే అధ్యక్షుడు చట్టపరిధిని దాటి ఏదైనా నిర్ణయం తీసుకుంటే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## 85 లక్షల మంది తల్లులను మోసగించిన కూటమి ప్రభుత్వం.




ఉరవకొండ, జనవరి 21 (అనంత ప్రభ)
85 లక్షలమంది తల్లులను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పీడియస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు.
ప్రభుత్వ మాటలు నమ్మి లక్షల మంది తల్లులు పెంచుకున్న ఆశలను అడియాశలు చేశారని మండి పడ్డారు. ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేస్తాం అన్నారు ఇప్పుడు మళ్ళీ వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తాం, అంటూ మోసం చేయవద్దు అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం గురించి పునరాలోచించి ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.
ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టినప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించాడు. జనవరి 1 తేదీ 1 నెల 2025 సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. జనవరి ఒకటో తారీకు పోయి 21 రోజులు అవుతునప్పటికీ ఇంతవరకు నారా లోకేష్ గారు జాబ్ క్యాలెండర్ పైన స్పందించకపోవడం నిరుద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కొడుకు మాత్రం ఉద్యోగం సంపాదించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు వాళ్ళ అన్నగారికి ఉద్యోగం ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారు కానీ ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులను మాత్రం గాలికి వదిలేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి నీ యుద్ధ ప్రాతిదికన ప్రకటించాలి. లేని పక్షంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## పి.కొత్తపల్లి గ్రామంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటన



రాప్తాడు, జనవరి 21 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లితో పాటు బుక్కరాయసముద్రం మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామంలో ఎస్సీ కులాల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం పర్యటించారు. ఎస్సీ రైతులు కాశయ్య, బాబయ్య చీనీ పంటలను పరిశీలించారు. దళిత రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉప్పరపల్లిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం వ్యవస్థను పరిశీలించారు. ఈ క్రాప్, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్‌హెచ్ఓ ఆయనకు వివరించారు. చైర్మన్ వెంట కలెక్టర్ వినోద్‌కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, డ్వామా పీడీ సలీమ్‌బాషా తదితరులు ఉన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిగా కొనకొండ్ల రాజేష్



కూడేరు, జనవరి 21 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల రాజేష్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా ఉంటూ సుదీర్ఘంగా బిజెపి పార్టీకి విధేయుడుగా పనిచేయడంతో బిజెపి పార్టీ అధిష్టానం గుర్తించి రాజేష్ ను జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు కొనకొండ్ల రాజేష్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు కొనకొండ్ల రాజేష్ ను అభినందించారు. ఉరవకొండ నియోజకవర్గం లో ఇన్చార్జిగా ఉంటూ తనదైన శైలిలో బిజెపి పార్టీకి రాజేష్ సేవలను అందించినందుకు బిజెపి నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బిజెపి అధిష్టానానికి అభినందనలు చేశారు.

## ఘనంగా గంగమ్మ జాతర



శింగనమల, జనవరి 21 (అనంత ప్రభ)
సింగనమల నియోజవర్గం నార్పల మండల కేంద్రంలో గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు .గంగమ్మ జాతర ని సందర్శించుకుని పూజలకు హాజరైనై రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప నార్పల గంగమ్మ జాతర నిర్వహణ రజక సంఘం అధ్యక్షులు పాపన్న రజక వృత్తిదారుల సమాఖ్య అధ్యక్షులు నారాయణప్ప పెద్ద బయన్న చంద్రశేఖర్ సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ భక్త ఆంజనేయులు రాఘవ తదితరులు పాల్గొన్నారు

## ఊరి దేవర కార్యక్రమంలో పాల్గొన్న పామిడి వీర..



పామిడి, జనవరి 21 (అనంత ప్రభ)
పామిడి మండలం కట్టాకిందపల్లి గ్రామం నందు శ్రీ పెద్దమ్మ తల్లి ఊరి దేవర కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. శ్రీ పెద్దమ్మ తల్లి ఊరు దేవర కార్యక్రమనికీ ఆ ఊరి గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఏ డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీర మండల వైఎస్సార్సీపీ నాయకులు శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకొని, వారు ఏర్పాటు చేసిన దేవర మరియు విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టకిందపల్లి మరియు పామిడి పట్టణం, మండలం వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..









## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి.
ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..

ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.

